# An Evening for the Master Composer

## అల్కాపురిలో త్యాగరాజస్వామి జయంతి



కళాకారులను సన్మానించిన దేప సురేఖ భాస్కర్‌రెడ్డి

ఎల్‌బీనగర్, మే 8 (ఆంధ్రజ్యోతి): ఆర్కేపురం డివిజన్ అల్కాపురి కాలనీలో భారతీయ కళా సమితి ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి 225 జయంతిలో భాగంగా ఆదివారం ఉదయం ఉంచా వృత్తి కార్యక్రమం నిర్వహించారు. అల్కాపురి వీధుల్లో సంకీర్తనలు అలపిస్తూ తిరిగారు. కాంగ్రెస్ పార్టీ నేత దేప భాస్కర్ రెడ్డి నివాసానికి చేరుకోగానే జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ దేప సురేఖ భాస్కర్‌రెడ్డి కళాకారులకు పాదపూజ చేసి పల్లకి మోశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ కళా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా త్యాగరాజస్వామి జయంతి నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు తాండవ కృష్ణ, నరసింహరావు, నారాయణ, విజయలక్ష్మి, పూర్ణిమ కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా త్యాగరాజ స్వామి జయంతి



భాస్కర్‌రెడ్డి నివాసంలో సంకీర్తనలు ఆలపిస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: త్యాగరాజ స్వామి 225వ జయంతి వేడుకల్లో భాగంగా రామకృష్ణ పురం డివిజన్ అల్కాపురి కాలనీలోని భారతీయ కళా సమితి ఆధ్వర్యలో ఆదివారం 'ఉంచా వృత్తి' కార్యక్రమాన్ని నిర్వహించారు. అల్కాపురి కాలనీలోని విధుల్లో తిరుగుతూ సంకీర్తనలు ఆలపించారు. కాలనీలోని తమ నివాసం వద్దకు రాగానే మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి దంపతులు, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ పాదపూజ చేసి, పల్లకీని మోశారు. కార్యక్రమంలో నిర్వాహకులు తాండవ కృష్ణ, నరసింహారావు, నారాయణ, విజయలక్ష్మి, కుమారి పూర్ణిమ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

# భారతీయ కళా సమితి ఆధ్వర్యంలో సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి జయంతి

## మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం మే 08 (ప్రజా జ్యోతి):** రామకృష్ణ పురం డివిజన్, అల్కా పురి కాలనీ లో భారతీయ కళా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ స్వామి 225వ జయంతి వేడుకల్లో భాగంగా ఉంచా వృత్తి అనే కార్యక్రమాన్ని ఉదయం 7:00 గంటలకు నిర్వహించారు. అందులో భాగంగా అల్కా పురి కాలనీ లో విధుల్లో తిరుగుతూ సంకీర్తనలు ఆలపిస్తూ తిరిగారు వారు అల్కా పురి కాలనీ రోడ్డు నెంబర్ - 5 లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దేప భాస్కర్ రెడ్డి స్వగృహానికి రాగానే దేప సురేఖ భాస్కర్ రెడ్డి మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాద పూజ చేసి, పల్లకి ని మోశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ కళా సమితి వారు ప్రతి ఏటా సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి జయంతి ఉత్సవాలను అల్కా పురి కాలనీ లో నిర్వహిస్తున్నారు, వారికి అభినందనలు తెలియజేశారు. గత వారం రోజులుగా ఆ మహనీయుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాందుకు సంతోషం వ్యక్తం చేశారు. సంగీతానికి ఎంతో గొప్ప శక్తి ఉందన్నారు. మనస్సుకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగించేది సంగీతం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తాండవ కృష్ణ, నరసింహా రావు, నారాయణ, విజయ లక్ష్మి, కుమారి పూర్ణిమ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగరాజ స్వామి 225వ జయంతి వేడుకలు



**విశాలాంధ్ర, సైదాబాద్:** త్యాగరాజ స్వామి 225వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ కెపురం డివిజన్, అల్కాపురి కాలనీలో భారతీయ కళా సమితి ఆధ్వర్యలో జరిగిన వేడుకల్లో భాగంగా ఉంచా వృత్తి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దేప భాస్కర్ రెడ్డి స్వగృహానికి రాగానే దేప సురేఖ భాస్కర్ రెడ్డి (మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్) పాద పూజ చేసి, పల్లకి ని మోశారు. కార్యక్రమంలో నిర్వాహకులు తాండవ కృష్ణ, నరసింహా రావు, నారాయణ, విజయ లక్ష్మి, కుమారి పూర్ణిమ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# ఘనంగా త్యాగరాజు జయంతి

ఆర్కేపురం, న్యూస్‌టుడే: ఆర్కేపురం డివిజన్‌లోని అల్కాపురి కాలనీలో.. భారతీయ కళాసమితి ఆధ్వర్యంలో త్యాగరాజు 225వ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉంచా వృత్తి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వీధుల్లో తిరుగుతూ సంకీర్తలు ఆలపించారు. మహేశ్వరం అసెంబ్లీ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేఖ పాల్గొని పల్లకీ మోశారు. కార్యక్రమంలో తాండవ కృష్ణ, నరసింహారావు, నారాయణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



పల్లకీ సేవలో భాస్కర్ రెడ్డి, సురేఖ

Date : 09/05/2022 EditionName : TELANGANA ( HYDERABAD ) PageNo : 05

ఘనంగా త్యాగరాజు జయంతి

ఆర్కేపురం, న్యూస్‌టుడే: ఆర్కేపురం డివిజన్‌లోని అల్కాపురి కాలనీలో.. భారతీయ కళాసమితి ఆధ్వర్యంలో త్యాగరాజు 225వ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉంచా వృత్తి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వీధుల్లో తిరుగుతూ సంకీర్తలు ఆలపించారు. మహేశ్వరం అసెంబ్లీ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేఖ పాల్గొని పల్లకీ మోశారు. కార్యక్రమంలో తాండవ కృష్ణ, నరసింహారావు, నారాయణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



పల్లకీ సేవలో భాస్కర్ రెడ్డి, సురేఖ